క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్, మహమ్మద్ నగర్ మండలాల్లోని చిన్న ఎడ్గి, నర్వ గ్రామ పంచాయతీల్లో కూలీలు చేస్తున్న ఉపాధి పనులను ఎంపీడీవోలు శ్రీనివాస్, గంగాధర్‌లు పరిశీలించారు. ఉపాధి పనులకు వచ్చిన కూలీలు హాజరు మస్టర్లను వారు తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి



ఎల్లారెడ్డి : ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని ఆర్డీవో మన్నె ప్రభాకర్ అన్నారు. మంగళవారం మోడల్ డిగ్రీ కళాశాలలో పీవోలకు ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీవోలకు పోలింగ్ సిబ్బందికి కేటాయించాల్సిన విధుల గురించి తెలియజేశారు. తహసీల్దార్ మహేందర్‌కుమార్, సెక్టార్ ఆఫీసర్లు వెంకటేశం, సాయిబాబా, మాస్టర్ ట్రెయినీలు లోకేష్, అరవింద్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ మూర్తి



బాన్సువాడ : బాన్సువాడ బార్ అసోసేషన్ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ మూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఖలీల్, సంయుక్త కార్యదర్శిగా మొగులయ్య, కోశాధికారిగా అజీం, సలహాదారులుగా భూషణ్‌రెడ్డి, రమాకాంత్‌రావు, లక్ష్మారెడ్డి, దత్తాత్రేయ, హమీద్‌లను ఎన్నుకున్నారు.

బాలికలకు పరుగుపందెం పోటీలు



నస్రుల్లాబాద్(బాన్సువాద) : మండలంలోని అంకోల్ తండాలో సేవాసంఘ్ ఫ్రెండ్స్ యూత్,నెహ్రూ యువకేంద్ర్ సంఘటన్ ఆధ్వర్యంలో అంకోల్ తండాలోని ఉన్నత పాఠశాలలో నారీ ఫిట్ రన్నింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం వలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అమ్మాయిలు శారీరకంగా ధృడంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహించామన్నారు. అందులో భాగంగా 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించామన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృదం,విద్యార్థినులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి



నస్రుల్లాబాద్(బాన్సువాద) : మండలంలోని నాచుపల్లి గ్రామంలో మంగళవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీవో రాము అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని ఆయా కాలనీలో ఏర్పడ్డ నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. పంచాయతి రాజ్ డీఈ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి విఠల్ ఉన్నారు.

మండల సమావేశం వాయిదా



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఎంపీపీ రాజ్‌దాస్ మంగళవారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు సరిపడా కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. తదుపరి సమావేశం అధికారులతో చర్చించి నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పర్బన్న తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కన్కల్‌లో బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు తిరుపతిరెడ్డి నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన కుటుంబీకులను ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు షౌకత్‌అలీ, అఖిల్‌రావు, వెంకట్‌రెడ్డి కార్యకర్తలు, గ్రామపెద్దలు ఉన్నారు.





బాన్సువాడలో సర్దార్ పాపన్న గౌడ్‌కు నివాళులర్పిస్తున్న ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ఎల్లారెడ్డిలో.. పెద్దకొడప్‌గల్‌లో..

సర్దార్ పాపన్న బాటలో నడవాలి



లింగంపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు యాదగిరిగౌడ్, సురేందర్‌గౌడ్, వంశీకృష్ణగౌడ్, సాయాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : బాన్సువాడలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి, నాయకులు వస్సీ, విజయ్‌కుమార్, సాయిలు, సాయికుమార్, సాయిప్రసాద్ తదితరులు ఉన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి): సర్వాయి సర్దార్ పాపన్న వర్ధంతిని లింగంపేట మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజాగౌడ్, నారాగౌడ్, వెంకట్‌గౌడ్, సోమాగౌడ్, మనోహర్‌గౌడ్, నారాగౌడ్, స్వామిగౌడ్, బాల్‌రాజగౌడ్, భాస్కర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని జై గౌడ జిల్లా ఉపాధ్యక్షులు పండరి గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు కాటేపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. జై గౌడ జిల్లా ఉపాధ్యక్షులు పండరి గౌడ్, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,జై గౌడ్ మండల కార్యదర్శి రామేష్,సభ్యులు తదితరులున్నారు.

ఘనంగా విమాన రథోత్సవం



విమాన రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భిక్కనూరు : దక్షిణకాశీగా పేరొందిన భిక్కనూరు సిద్దరామేశ్వరాలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి ఆలయ మహంతు సదాశివమహంత్ భాజభజంత్రీలతో ఆలయం నుంచి బయలుదేరి వచ్చి మండల కేంద్రంలోని సిద్దగిరి–రామగిరి సమాధి వద్దకు వచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. తదుపరి దండుకాలు వేస్తూ రుద్రకారుడై ఆలయం వరకు పరుగెత్తాడు. ఆయన వెంట భక్తులు కూడా పరుగెత్తారు. తదుపరి ఆలయంలో విమాణ రథోత్సవం నిర్వహించారు.ఈ రథంను లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఓం నమఃశివాయ పంచాక్షరి మంత్రంతో ఆలయం పరిసర ప్రాంతమంతా మార్మోగింది.

నాగిరెడ్డిపేట ఎంపీవోగా ప్రకాశ్



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నాగిరెడ్డిపేట ఎంపీవోగా ప్రకాశ్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. నాగిరెడ్డిపేట ఎంపీవోగా ఉన్న శ్రీనివాస్ పదవి విరమణ చేయడంతో ఆయన స్థానంలో ఎల్లారెడ్డి ఎంపీవోగా ఉన్న ప్రకాష్‌కు నాగిరెడ్డిపేట ఎంపీవోగా నియమించారు.

నవోదయకు విద్యార్థిని ఎంపిక



మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని వాసవి హైస్కూల్‌కి చెందిన ముకుందే శృతి నవోదయ పాఠశాలకు ఎంపికై నట్లు మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ ఉమాకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ వినోద్, డైరక్టర్ శశికాంత్, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాల్యవివాహాల్లో పాల్గొన్నా శిక్షార్హులే..




మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, పట్టణంలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

భిక్కనూరు : బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారితో పాటు వాటిలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు తప్పవని భిక్కనూరు ఎంపీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం భిక్కనూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల్యవివాహాల నివారణ అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలను జరిపించిన పూజారితో పాటు బ్యాండ్ మేళం వాయించిన వారికి, టెంట్‌హౌజ్, వంటలు చేసి వారికి కూడా శిక్షలు తప్పవన్నారు. అలాగే అందులో పాల్గొన్న ప్రజలకు కూడా శిక్షలు తప్పవన్నారు. భిక్కనూరు జీపీ ఈవో మహేష్‌గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శోభారాణి, గ్రామ పంచాయతీ క్లర్కు భూషణం, పూజారి నవీన్ పంతులు తదితరులున్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : బాల్యవివాహాలు చేస్తే సంబంధిత కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎంపీవో రాము అన్నారు. మండలంలోని నాచుపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జీపీ కార్యదర్శి విఠల్,స్థానిక నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణంలో..

కామారెడ్డి టౌన్ : మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లింగాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బాల్య వివాహాలు, దుష్పరిణామాలు అంశాలపై మహిళలకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్ల నిండకుండా పెళ్లిళ్లు చేస్తే అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్ డ్వాక్రా గ్రూప్ అధ్యక్షురాలు సంతోషి, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆలయంలో విశేష పూజలు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రాశివనం ఎదురుగా హర హర కాలనీలో శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల అనంతరం కాలనీ మహిళలు విశేష సింధూర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు చెన్నరాజు, బద్రి అనిల్‌కుమార్, దువ్వల కిషోర్, మధుసూదన్‌రావు, శ్రీనివాస్‌యాదవ్ తదితరులున్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం



భిక్కనూరు : మండల కేంద్రంలోని హరిహర సుత ఆలయంలో ఈ ఏడాది నవంబర్ 1వ తేదీ నుంచి భక్తులకు అన్నదానం ప్రారంభిస్తున్నట్లు అయ్యప్ప అన్న ప్రసాద సేవా సమితి అధ్యక్షుడు కేవీ. సుబ్బారావు, ఉపాధ్యక్షుడు పెద్దబచ్చగారి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ఆనంద్‌కుమార్ అన్నారు. మంగళవారం వారు భిక్కనూరులో మాట్లాడుతూ ఈసేవ సమితిలో శాశ్వత సభ్యత్వం కోసం రూ. 15,116 తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్నదానం చేయాలనుకునేవారు తమను సంప్రదించవచ్చన్నారు.

గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కన్నాపూర్, శెట్పల్లి, పర్మళ్ల గ్రామాల్లో మంగళవారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ధాన్యం తూకం వేసిన వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి మల్లికార్జునబాబు, సహకార సంఘాల అధికారులు, గ్రామ పెద్దలు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

నిజాంసాగర్(జుక్కల్): ప్రభుత్వపరంగా వరి ధాన్యానికి కల్పిస్తున్న మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట సొసైటీ సీఈవో సంగమేశ్వర్ గౌడ్ సూచించారు. మంగళవారం మండలంలోని అచ్చంపేట సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

రాంపూర్‌లో..

పిట్లం(జుక్కల్) : మండలంలోని రాంపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చిల్లర్గి సహకార సంఘం సీఈవో సంతోష్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భిక్కనూరు : మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీవరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జేఎల్ఎం రాథోడ్ మంగళవారం తెలిపారు. బుధవారం. గురువారం, శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగిస్తున్నామన్నారు.

సస్పెన్షన్‌పై వివరణ ఇవ్వాలి

రాజంపేట : బీఆర్ఎస్ పార్టీ నుంచి తమను ఎందుకు సస్పెన్షన్ చేశారో వివరణ ఇవ్వాలని గ్రామానికి చెందిన దాగ్గారి నరేష్, జింక భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ఎస్ పార్టీ నుండి తమను సస్పెన్షన్ చేస్తూ పత్రికా ప్రకటన ఇవ్వడంతో మంగళవారం వారిరువురు సమావేశంలో మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు బాల్వంత రావ్ వాళ్ళు చేసిన అక్రమాలు అవినీతి కేసీఆర్ ఓటమికి పార్టీ పతనానికి కారణమని ప్రశ్నించినందుకే పార్టీ నుండి సస్పెండ్ చేశారని మండిపడ్డారు.

సెల్‌ఫోన్ అప్పగింత

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం స్థానిక ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగించారు. మహమ్మద్ నగర్ మండలం తుంకిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాములు సెల్ పోగొట్టుకోగా దానిని ట్రేస్ చేసి బాధితుడికి అందజేశారు. మహమ్మద్ నగర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బోరుమోటారు మంజూరు

భిక్కనూరు : మండలంలోని భాగిర్తిపల్లిలో నీటిఎద్దడి నివారణకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి మంగళవారం బోర్‌బావికి మోటారు పంపును మంజూరు చేశారు. ఈమేరకు ఈ బోర్ మోటార్‌ను ప్రారంబించారు. బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగయ్య గారి యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి ఉందని పేర్కొనగా ఎలక్షన్ కోడ్ రాకముందే ఎమ్మెల్యే స్పందించి రూ. 85వేలు మంజూరు చేశారన్నారు. బీజేపీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు పెద్దోళ్ల బాబు, నేతలు లింగస్వామి, బక్క కుమార్, గొంద్ర ప్రశాంత్, శ్రీను, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి పట్టణంలోని కాకతీయ నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ చేశారు. కాలనీకి చెందిన సేవా సమితి ఆధ్వర్యంలో 16 మంది విద్యార్థులకు వాటిని అందజేశారు.సేవా సమితి అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి వీటిని అందజేశారు. ప్రతినిధులు శ్యాంసుందర్, గంగరాములు, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామ మాల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలో సమావేశమైన మాల సంఘం సభ్యులు సమావేశమై తమ నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కూతురు రాజు, ఉపాధ్యక్షుడిగా పంబల్ల రాజశేఖర్, ప్రధానకార్యదర్శిగా కడారి రాకేష్, కోశాధికారిగా డొంకెని రామస్వామిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జహీరాబాద్ స్థానాన్ని గెలుచుకుందాం



కన్నాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

రామారెడ్డి : జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ స్థానంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు రామారెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మండల కేంద్రం రామారెడ్డితో కన్నాపురం తండా, కన్నపురం గ్రామాల్లో పర్యటించారు. పుణ్యక్షేత్రం కాలభైరవుడి ఆలయాన్ని దర్శించుకొని, మదన్‌మోహన్ తండ్రి రాజేశ్వరరావుతో కలిసి కాలభైరవుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను మదన్ మోహన్‌రావు పరామర్శించి, భరోసా ఇచ్చారు. కన్నపురం గ్రామంలో మాట్లాడుతూ పార్లమెంట్ స్థానంను కూడా కైవసం చేసుకుంటే మరింత బలంతో ప్రజలకు సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శిలాసాగర్, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నామాల గంగాధర్, యువజన విభాగం మండల అధ్యక్షుడు వడ్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



రాజంపేట : శివాయిపల్లి ప్రభుత్వ పాఠశాల నుండి నవోదయకు ఎంపికై న శ్రీముద్, సాత్విక్ రావ్, రిష్వేందర్ రెడ్డిని మంగళవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీఈవో రాజు అభినందించారు. ఒకే పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ముదం స్వామి, మాజి సర్పంచ్ విఠల్ రెడ్డి, ఎస్ఎంసీ మాజి చెర్మన్ బాలరాజు, సెక్టోరియల్ ఆఫీసర్స్ శ్రీపతి, వేణు శర్మ పాల్గొన్నారు.

సరంపల్లిలో రంజాన్ కిట్ల పంపిణీ



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ తన స్వంత డబ్బులతో పేద ముస్లింలకు ప్రతి వార్డుకు కిరాణం కిట్లు అందజేశారు. వాటిని సరంపల్లి కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో కె సాయిలు, బి. హన్మాండ్లు, రాజయ్య, పి దేవేందర్, ఏ బాపు రాజు, ఏం ముత్యం, కె స్వామి తదితరులున్నారు.

ఘనంగా బోనాల ఊరేగింపు



బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు అంగరంగవైభవంగా నిర్వహించారు. శ్రీ రేణుకా మాత ఎల్లమ్మ ఆలయ మూడవ వార్షికోత్సం వేడుకలు మూడు రోజులుగా చేపడుతున్నారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఇంటికో బోనం తీసుకొని గ్రామంలోని ప్రధాన వీధుల్లో బోనాలు ఊరేగించారు. డిజే సౌండ్, పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎల్లమ్మ ఆలయం చుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి



బాన్సువాడ : రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తోందని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. మంగళవారం బాన్సువాడలో ఆయనకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందన్నారు. బీసీ సంక్షేమ సంఘం నేతలు వనం గంగాధర్, హాజీ, సంజీవ్, దత్తు, గంగాధర్, హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గాల ఏర్పాటు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంగోజివాడి, కాలోజివాడి గ్రామాలతో పాటు ఆయా గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. సంగోజివాడి గ్రామ కమిటి నూతన అధ్యక్షుడిగా గడ్డం లింగం, యూత్ అధ్యక్షుడిగా ప్రశాంత్‌లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అనుబంధ కమిటీలను కూడా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, వర్కింగ్‌కమిటీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అఖిల్‌రావు, నాయకులు, శ్యాంరావు, లక్ష్మణచారి తదితరులున్నారు.

అమర్లబండలో..



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని అమర్లబండ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కన్కంటి భాస్కర్, ఉపాధ్యక్షుడిగా గుండెల్లి శేఖర్, ప్రధానకార్యదర్శిగా కుంట రతన్, కార్యదర్శిగా కొత్తూరి స్వామి, కోషాధికారిగా రవి తదితరులను ఎన్నుకున్నారు.

సేవాలాల్ విగ్రహాల ఊరేగింపు



మాచారెడ్డి : మండలంలోని గజ్యా నాయక్ తండాలో జగదాంబ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంజీనాయక్, మాజీ ఎంపీపీ ఫకీరానాయక్, తండా వాసులు ఉన్నారు.

ఎన్నికలపై అధికారులకు శిక్షణ



అవగాహన కల్పిస్తున్న అధికారి శ్రీనివాస్‌రెడ్డి

బిచ్కుంద(జుక్కల్) : పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న అధికారులు, ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అదనపు కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలన్నారు. అధికారులకు ఇచ్చిన బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద, మద్నూర్, డోంగ్లి, నిజాంసాగర జుక్కల్ ఆయా మండలాల తహసిల్దార్లు, ఆర్‌ఐలు పాల్గొన్నారు.